పథకాలను వినియోగించుకోవాలి

మాట్లాడుతున్న కేంద్ర మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ హీనా ఉస్మాన్

ఏటూరునాగారం, జనవరి 10 : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్కీంలు, బీమా పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని కేంద్ర మంత్రిత్వ శాఖ స్కిల్ డెవలప్‌మెంట్, ఎంటర్ ప్రెన్యూర్‌షిప్ జాయింట్ సెక్రటరీ హీనా ఉస్మాన్ కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో 'వికసిత్ భారత్ సంకల్ప యాత్ర'లో భాగంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్కీంలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఉజ్వల గ్యాస్ కనెక్షన్, పీఎం జీవనజ్యోతి, ఆయుష్మాన్ భారత్, పీఎం ముద్ర యోజన, సుకన్య సమృద్ధి యోజన, పీఎం గరీబ్ కల్యాణ్ లాంటి పథకాలను వివరించారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ రీజినల్ మేనేజర్ అబ్దుల్ రహీం, ఎల్‌డీఎం రాజ్‌కుమార్, స్థానిక ఎస్‌బీఐ, కెనరా బ్యాంక్, ఏపీజీవీబీ మేనేజర్లు భిక్షపతి, జనార్దన్, కేకే జాగ్వార్ కస్టమర్లకు అమలు చేస్తున్న బీమా పథకాలను వివరించారు. పోస్టల్ కార్యాలయం ద్వారా అమలు చేస్తున్న అనేక పథకాలను ఎంవో చంద్రకాంత్, వహీద్ వెల్లడించారు.

మెగా వైద్య శిబిరంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

ఉచిత వైద్య శిబిరాలకు సహకరిస్తాం

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

కృష్ణకాలనీ, జనవరి 10 : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో స్వచ్ఛంద సంస్థలు, ఏ దవాఖాన యాజమాన్యాలైన ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు సేవలందించేందుకు ముందుకు వస్తే సహకరిస్తామని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. వరంగల్ మెడికేర్, కోలంబో మెడికల్ కాలేజీ సహకారంతో బుధవారం భూపాలపల్లిలోని కేకేఎంస్ ప్రసాద్ ఆస్పత్రిలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. వైద్య శిబిరాల ద్వారా నిరుపేదలకు ఉచితంగా వైద్య సేవలందించడం అభినందనీయమన్నారు. అలాగే జిల్లా కేంద్రంలోని 100 పడకల దవాఖానలో రూ.8 కోట్లతో సిటీ, ఎంఆర్ఐ స్కాన్ మిషన్లను ఏర్పాటు చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ నుంచి అనుమతి తీసుకున్నానని, త్వరలోనే మిషన్లు ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో మెడికేర్ ఆసుపత్రి డైరెక్టర్ ఫాదర్ చిన్నపు రెడ్డి, వైద్యులు మేఘన, సంధ్యారాణి, మహేందర్‌రెడ్డి, రాహుల్, కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్, ముంజులా రవీందర్, కురిమిళ్ల రజితా శ్రీనివాస్, నాయకులు పిప్పాల రాజేందర్, బట్టు కరుణాకర్, బుర్ర కొమురయ్య, మాచర్ల సంతోష్, శ్యామ్, జోరు రాము, సతీశ్, కడారి మాలతి పాల్గొన్నారు.

క్రీడలు మానసికోల్లాసానికి దోహదం

రేగొండ : క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడతాయని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండలంలోని రేపాకలో కింగ్స్ 11 యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎదగాలన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఇప్పకాయల నర్సయ్య, నాయకులు గుంటోజు కిష్టయ్య, పున్నం రవి, పట్టెం శంకర్, కోలెపాక సాంబయ్య, బోజం రవి, క్యాతం సదయ్య తదితరులున్నారు.

సింగరేణి ప్రభావిత ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయాలి

భూపాలపల్లి రూరల్ : సింగరేణి ప్రభావిత ప్రాంతాల అభివృద్ధి కోసం కృషి చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు జీఎం బళ్లారి శ్రీనివాసరావును కోరారు. బుధవారం జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో సింగరేణి సంస్థకు సంబంధించిన సీఎస్ఆర్ పనులు, కాంట్రాక్ట్ పనులు, ఎస్టేట్ విభాగం, సంక్షేమ కార్యక్రమాలపై ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు కార్మికుల రక్షణ కోసం ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. డీజీఎం రవికుమార్, ఏరియా సర్వే అధికారి రాజగోపాల్, ఏరియా అధికారి ప్రతినిధి అజ్మీరా తుకారాం, ఏరియా సెక్యూరిటీ అధికారి రవికుమార్ పాల్గొన్నారు.

బహిరంగ పత్రిక ప్రకటన

ఇందుములుగా సమస్త జనులకు తెలియజేయునది ఏమనగా నా యొక్క క్లయింట్ అయిన శ్రీ కసుమ చంద్రశేఖర్ s/o కాంతయ్య గారి వద్ద భూపాలపల్లి గ్రామ నివాసి ప్రస్తుత నివాసము హన్మకొండలో ఉన్న నారగోని రవీందర్ మరియు శోభారాణి గార్లు అప్పు తీసుకుని ప్రామిసరీ నోట్ వ్రాయించి ఇచ్చినారు. వారు సదరు అప్పు చెల్లించనందున నా క్లయింటు గౌరవ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు భూపాలపల్లి యందు Rs. 7,98,000/- రికవరి గురించి దావా O.S No. 245/2023 వేసినారు మరియు వారికీ సంబంధించిన ఆస్తి భూపాలపల్లి యందలి సమీప ఇంటి నెంబర్. 7-58/1, Sy. No.416/B లో adm 121 Sq. yds,గురించి అటాచ్మెంట్ కూడా కోరివున్నారు. ప్రస్తుతం సదరు కేసు కోర్టు విచారణ యందు ఉన్నది. సదరు కేసు కోర్టు విచారణలో ఉండగా నారగోని రవీందర్ మరియు శోభారాణి గార్లు కుమ్మక్కై ఇతరులకు అన్యాక్రాంతం చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు అని నా క్లయింట్ దృష్టికి వచ్చినది. కావున కోర్టు విచారణలో వుండగా, అనుమతి లేకుండా సదరు ఆస్తి పైన ఎవరైనా ఎటువంటి లావాదేవీలు మరియు నిర్మాణాలు చేసినచో అవి చట్టబద్ధత చెల్లనేరవు, మరియు వారు తదుపరి నా క్లయింట్ చట్టబద్ధ తీసుకోనబోవు చర్యలకు బాధ్యులు కాగలరని ఈ ప్రకటన ద్వారా హెచ్చరించడమైనది.

Sd/- **KVLN HARI BABU** MA.LLB
Advocate
Plot No. 403, CRK'S, Manthani Pride apartment,T.C.Katta, Godavari Road, Manthani, Dist. Peddapalli.
Cell: 90142 22255

ముగ్గురి అరెస్టు

రేగొండ, జనవరి 10 : ఇల్లు ధ్వంసం, టాటా మ్యాజిక్ దగ్ధం కేసులో మండలంలోని గూడపల్లె గ్రామానికి చెందిన ముగ్గురిని బుధవారం అరెస్టు చేసినట్లు చిట్యాల సీఐ వేణుచందర్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. గూడపల్లె గ్రామానికి చెందిన లింగంపల్లి శ్రీధర్‌రావు భార్యను అదేగ్రామానికి చెందిన బైకాని రాజేందర్ చిట్యాల మండలం బావుసింగ్‌పల్లె నుంచి తీసుకెళ్లాడని అతని ఇంట్లోని సామగ్రితో పాటు టాటా మ్యాజిక్ వాహనాన్ని దగ్ధం చేసినట్లు కేసు నమోదైందన్నారు. నిందితులు లింగంపల్లి శ్రీధర్‌రావు, లింగారావు, రాజు పరారీలో ఉండగా బుధవారం కొడవటంచ గ్రామంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా కనిపించడంతో అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ చెప్పారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED HOSPITAL STAFF

jobs Apply Now!

★GNM Nurses, Duty Doctors & OT Assts. Cont: GUARDIAN HOSPITAL, Mulugu 'X' Road, Warangal. Time: 12 to 2pm.

NTW-0334

CHANGE OF NAME

I, the under signed **RECQUIN JOHNSON** (New Name) previously called **REQUINE ROPSON JOHNSON** (Old Name) and Residing at H.No. 25-6-123/1, Bapuji Nagar, Kazipet (Mdl), Hanumakonda Dist - 506003. T.S., India and solemnly declare.

CHANGE OF NAME

I, the under signed **SAMATHA JOHNSON** (New Name) previously called **JOHNSON SAMATHA MANORANJINI** (Old Name) and Residing at H.No. 25-6-123/1, Bapuji Nagar, Kazipet (Mdl), Hanumakonda Dist - 506003. T.S., India and solemnly declare.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

జాతరకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

- భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగొద్దు
- హరిత హోటల్‌ను అందుబాటులోకి తేవాలి
- ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి

పారిశుధ్య నిర్వహణ వివరాలను తెలుసుకుంటున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

తాడ్వాయి, జనవరి 10 : మేడారం సమ్మక్క, సారలమ్మ మహా జాతరకు పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. బుధవారం ఆమె మేడారం పరిసరాల్లో అదనపు కలెక్టర్ శ్రీజతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా జంపన్నవాగు వద్ద వాచ్ టవర్, హరిత హోటల్, పగిడిద్దరాజు, గోవిందరాజు భవనాలు, మీడియా పాయింట్, వాచ్‌టవర్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హరిత హోటల్ పునరుద్ధరణ పనులు వెంటనే చేపట్టడంతో పాటు ఈ నెల చివరి నాటికి అందుబాటులోకి తీవాలని ఆదేశించారు. అమ్మవార్ల దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. పగిడిద్దరాజు, గోవిందరాజు భవనాల్లో ఎప్పటికప్పుడు పారిశుధ్య నిర్వహణ చేపట్టాలని డీపీవో వెంకయ్యను ఆదేశించారు.

ప్రతి భక్తుడికి తాగునీరు అందేలా ఏర్పాట్లు
- ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈఈ మల్లేశ్

మహా జాతరకు వచ్చే ప్రతి భక్తుడికి తాగునీరు అందించేలా ఏర్పాట్లు చేపడుతున్నామని ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈఈ మల్లేశ్ తెలిపారు. జాతర పరిసరాల్లో తాగునీటి ఏర్పాట్లు, మరుగుదొడ్లు, ఇన్ ఫిల్టరేషన్ బావుల పూడికతీత పనులను బుధవారం ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. నూతన చేతి పంపులు, వాటర్ పైప్ లైన్ ఏర్పాటు, తాగునీరందించేందుకు తీసుకున్న చర్యలను డీఈ సతీశ్ ద్వారా తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాతర పరిసరాలతో పాటు పార్కింగ్ ప్రదేశాల్లో కూడా నీరు అందించేలా చర్యలు చేపడుతున్నామన్నారు. అవసరమైన చోట్ల బ్యాటరీ ఆఫ్ ట్యాప్స్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. భక్తుల రద్దీగా ఉండే ప్రాంతాలతో అవసరమైన చోట్ల మరుగుదొడ్లను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. క్లోరినేషన్ చేసిన నీటినే భక్తులకు అందిస్తామన్నారు. అలాగే క్యూలైన్లలో ఉండే భక్తుల కోసం ప్రత్యేకంగా పైప్‌లైన్లను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఆయన వెంట ఈఈలు రామాంజేయులు, సుభాశ్ ఉన్నారు.

తల్లులకు ముందస్తు మొక్కులు

వనదేవతలను దర్శించుకునేందుకు బుధవారం భక్తులు భారీగా తరలివచ్చారు. జంపన్నవాగులో పుణ్యస్నానాలు చేసి తలనీలాలు సమర్పించారు. అనంతరం గద్దెల వద్దకు చేరుకొని గిరిజన సంప్రదాయంలో అమ్మవార్లకు మొక్కులు చెల్లించారు. ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

హంపీ థియేటర్ ఆవరణలో మేకల మంద

మేకల దొడ్డిగా హంపీ థియేటర్

- పట్టించుకోని ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు

తాడ్వాయి, జనవరి 10 : మేడారంలోని హంపీ థియేటర్ మేకలకు ఆవాసంగా మారింది. అమ్మవార్ల దర్శనానికి వచ్చే భక్తులకు ఆదివాసీ ఆచార, వ్యవహారాలు, వారి జీవన విధానం, ఇలవేల్పల సమ్మేళనాలు నిర్వహించుకునేందుకు గతంలో ట్రైబల్ వెల్ఫేర్ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం రూ.32లక్షలతో భవనాన్ని నిర్మించింది. మహా జాతర సమయంలో హంసీ థియేటర్ పరిసరాలను శుభ్రంగా ఉంచాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దీంతో స్థానికులు గేట్ల తాళాలు పగులగొట్టి మేకలను తోలుతున్నారు. అంతేకాకుండా మరుగుదొడ్లలో ఉన్న విలువైన సామగ్రితో పాటు విద్యుత్ పరికరాలు అపహరణకు గురయ్యాయి. జాతర సమయంలోనే హడావుడి చేసే అధికారులు జాతర అనంతరం పట్టించుకోకపోవడం వల్లే ప్రతీ జాతరకు మెయింటెన్స్‌కు లక్షల రూపాయలు వెచ్చించాల్సి వస్తుందని ప్రజలు ఆరోపిస్తున్నారు.

విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించొద్దు

ఏటూరునాగారం, జనవరి 10 : విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించకుండా ఉన్నతాధికారుల సూచన మేరకు నడుచుకోవాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో క్రాంతి కుమార్ వైద్య సిబ్బందిని ఆదేశించారు. మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రానికి ఐటీడీఏ ద్వారా కేటాయించిన అంబులెన్స్‌ను బుధవారం ఆయన తనిఖీ చేశారు. ప్రతిరోజూ విధిగా బయోమెట్రిక్ అటెండెన్స్ ఉండేలా చూడాలన్నారు. అత్యవసర సమయంలో వినియోగించే పరికరాలను పరిశీలించి మందులను అందుబాటులోఉంచుకోవాలని క్రాంతికుమార్ సూచించారు. ఆయన వెంట ఎన్‌హెచ్ఆర్ఎం మేనేజర్ మహేందర్, ఫార్మసిస్టు విజయ్‌కుమార్, ఈఎంటీ కిషోర్, డ్రైవర్ రాజు ఉన్నారు.

ములుగు జిల్లాను రద్దు చేయొద్దు

ములుగురూరల్, జనవరి10 : అనేక పోరాటాలతో రాష్ట్రంలో చివరిగా ఏర్పాటైన ములుగు జిల్లాను ప్రభుత్వం రద్దు చేయొద్దని జిల్లా ఉద్యమ కన్వీనర్ గండ్రకోట కుమార్ బుధవారం ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జిల్లాగా ఏర్పడిన తర్వాత సామాజికంగా, ఆర్థికంగా, అభివృద్ధి పరంగా అన్ని రంగాల్లో ములుగు ఎదుగుతున్నదన్నారు. ములుగు నుంచి మంత్రిగా సీతక్క నియమితులైనందున మరింత అభివృద్ధి చెందుతుందని ఆశించామని, ప్రభుత్వం జిల్లాలను కుదిస్తామని చెప్పడంతో ప్రజలు అయోమయానికి లోనవుతున్నారన్నారు. ఈ ప్రాంత ప్రజల అభీష్టం మేరకు ములుగు జిల్లాను సుస్థిరంగా ఉంచే బాధ్యతను మంత్రి సీతక్క తీసుకోవాలని ఆయన కోరారు.

ఓటరు జాబితా కట్టుదిట్టంగా రూపొందించాలి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ భవేశ్ మిశ్రా

భూపాలపల్లి రూరల్, జనవరి 10: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు జాబితా కట్టుదిట్టంగా రూపొందించాలని కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదుపై తహసీల్దార్లు, సంబంధిత అధికారులతో కలెక్టర్ రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రులంతా ఫిబ్రవరి 6 లోపు ఫారం 18 ద్వారా ఆన్‌లైన్‌లో, తహసీల్దార్, రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఓటు హక్కు నమోదు కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. విద్యార్హత సర్టిఫికెట్ల కాపీలను గెజిటెడ్ అధికారితో ధ్రువీకరించి సమర్పించాలని తెలిపారు. ప్రతి మండలంలో పట్టభద్రుల పోలింగ్ కేంద్రాలకు ప్రత్యేక అధికారులను నియమించాలని, 1 నవంబర్ 2020 నాటికి డిగ్రీ ఉత్తీర్ణులైన వారు అర్హులన్నారు. ఫిబ్రవరి 24న డ్రాఫ్ట్ ఓటరు జాబితా రూపకల్పన, మార్చి 14లోపు అభ్యంతరాల స్వీకరణ, మార్చి 4న తుది ఓటరు జాబితా విడుదల చేస్తామని కలెక్టర్ చెప్పారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీవో రమాదేవి, మాస్టర్ ట్రైనర్లు జిల్లా ఫిషరీస్ అధికారి అవినాష్, హార్టికల్చర్ అధికారి సంజీవరావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రత్యేక తరగతులు నిర్వహించాలి

- ములుగు డీఈవో పాణిని

సమావేశంలో మాట్లాడుతున్న డీఈవో పాణిని

ములుగురూరల్, జనవరి10 : పదో తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని డీఈవో పాణిని అన్నారు. బుధవారం ఉపాధ్యాయులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పాఠశాలల్లో తొలిమెట్టు, ఉన్నతి, లక్ష్య కార్యక్రమాలను అమలు చేస్తూ ఉదయం, సాయంత్రం విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. సిబ్బంది సమయపాలన పాటిస్తూ నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. సమావేశంలో విద్యాశాఖ కోఆర్డినేటర్లు సుదర్శన్‌రెడ్డి, రాజు, రమాదేవి, సాంబయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్స్ అందజేత

విద్యార్థుల కోసం ప్రభుత్వం సమకూర్చిన కంప్యూటర్స్‌ను డీఈవో పాణిని బుధవారం జిల్లా కేంద్రంలోని తన కార్యాలయంలో ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని 17 పాఠశాలలకు కంప్యూటర్స్‌తో పాటు ప్రింటర్స్‌ను అందజేసినట్లు తెలిపారు. 10వ తరగతి తర్వాత ఇంటర్, ఇంజినీరింగ్ కోర్సుల్లో కంప్యూటర్ వినియోగంపై విద్యార్థులకు అవగాహన పెంచేలా శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు.

ద్విచక్ర వాహనం అదుపు తప్పి ఒకరు మృతి

ములుగురూరల్, జనవరి10 : ద్విచక్ర వాహనం అదుపు తప్పి ఒకరు మృతి చెందిన ఘటన ములుగు మండలం దేవనగర్ క్రాస్ మల్లంపల్లి శివారులో మంగళవారం రాత్రి జరిగింది. మహిళా ఎస్సై మధులిక కథనం ప్రకారం.. వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం బొల్లోనిపల్లికి చెందిన బోళ్ల సారంగపాణి (74) ద్విచక్ర వాహనంపై మల్లంపల్లికి వస్తుండగా అదుపు తప్పి కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి అల్లుడు పిట్టల రమేశ్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఆమె వివరించారు.

రామప్ప సరస్సు నీటి విడుదల

వెంకటాపూర్, జనవరి 10 : యాసంగి పంటకు మండలంలోని రామప్ప సరస్సు నీటిని ఎంపీపీ బుర్ర రజితా సమ్మయ్య, సర్పంచ్ డోలి రజితా శ్రీనివాస్ అధికారులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ అధికారులు మాట్లాడుతూ యాసంగిలో 120 రోజుల పంటను సాగు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈలు నారాయణస్వామి, రాకేశ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ దేవేందర్, లక్ష్మీ రాము, రైతులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు గురుకుల విద్యార్థుల ఎంపిక

చిట్యాల, జనవరి 10 : భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో ఈనెల 5న నిర్వహించిన జిల్లా స్థాయి జూనియర్ కబడ్డీ పోటీ ల్లో చిట్యాల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపికైన ట్లు ప్రిన్సిపాల్ భిక్షపతి తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థులు అంజలి, సంజనశ్రీ, ప్రశాంతిని బుధవారం ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ సత్యం, పీఈటీలు, ఉపాధ్యాయులు అభినందించారు.

నేడు రేగొండ ఎంపీపీపై అవిశ్వాసం

రేగొండ, జనవరి 10 : ఎంపీపీ పున్నం లక్ష్మిపై గురువారం అవిశ్వాస పరీక్ష నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సురేందర్‌గౌడ్ తెలిపారు. గత నెలలో ఎంపీపీపై అవిశ్వాసానికి ఎంపీటీసీలు తీర్మాణం చేయగా, ఆర్‌డీవో ఆధ్వర్యంలో నిర్వహించే అవిశ్వాస పరీక్షకు సభ్యులు హాజరు కావాలని వారికి నోటిసులు జారీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

టేకుమట్ల, జనవరి 10 : విద్యార్థులు ప్రణాళికతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో జరిగిన ఫేర్వెల్ డేకు ఆయన హాజరై మాట్లాడారు. విద్యార్థులకు విద్య ప్రాముఖ్యతను వివరించి, పలు సూచనలు చేశారు. స్పెషల్ ఆఫీసర్ స్వప్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎంపీపీని శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు.

దళిత బంధు మంజూరు చేయాలి

మహాముత్తారం, జనవరి10 : దళితబంధు రెండో విడుతలో ఎంపికైన లబ్ధిదారులు బుధవారం మండలంలోని యామన్‌పల్లిలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండో విడుత ఎంపికైన వారికి ప్రభుత్వం యూనిట్లు మంజూరు చేయాలన్నారు. సమావేశంలో ఆటో శేఖర్, సంపత్, కిచ్చయ్య, రాజేశ్, వెంకయ్య, సరోజన, రాజయ్య పాల్గొన్నారు.

ఎస్సీ గౌష్‌ఆలంకు ఆత్మీయ వీడ్కోలు

సమావేశంలో మాట్లాడుతున్న గౌష్‌ఆలం

ములుగు, జనవరి 10 (నమస్తే తెలంగాణ) : ఎస్సీగా పనిచేసి ఆదిలాబాద్‌కు బదిలీపై వెళ్లిన గౌష్‌ఆలంకు ములుగు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం జాకారం పోలీస్ ట్రైనింగ్ సెంటర్ మైదానంలో ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ మేరకు ఆయనకు పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం ఎస్సీని ప్రత్యేక వాహనంపై ఎక్కించి తాడులో లాగి ఆయనపై తమకు ఉన్న గౌరవాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గౌష్‌ఆలం మాట్లాడుతూ జిల్లాలో సంతృప్తికరంగా విధులు నిర్వర్తించానన్నారు. జిల్లాతో తనకు మూడు సంవత్సరాల అనుబంధం ఉందని, ఏటూరునాగారం ఏఎస్పీగా, ములుగు ఓఎస్డీగా పనిచేశానన్నారు. పదోన్నతి పొంది జిల్లా ఎస్పీగా విధుల్లో చేరి ప్రజలకు తనవంతు సేవలు అందించానన్నారు. ఎస్పీగా మొదటి పోస్టింగ్ ములుగు జిల్లాలో పనిచేయడం తాను ఎప్పటికీ మర్చిపోనన్నారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత ఎస్పీ డాక్టర్ పీ శబరీష్, ఓఎస్డీ అశోక్‌కుమార్, ఏటూరునాగారం ఏఎస్పీ సంకీర్త్, అదనపు ఎస్పీ సదానందం, డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

జ్వాల యూత్ ఆధ్వర్యంలో..

మంగపేట : బదిలీపై వెళ్తున్న ఎస్సీ గౌష్‌ఆలంను బుధవారం మండలంలోని జ్వాల యూత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఎస్సీ కార్యాలయంలో ఎస్సీని కలిసి ఈ ప్రాంతంలో పోలీస్ శాఖ ద్వారా మెరుగైన సేవలందించి ప్రజాదరణ పొందారని యూత్ బాధ్యుడు కోడెల నరేశ్ అన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ గౌరవ సలహాదారుడు నరేశ్‌రెడ్డి, రామ్మోహన్, గోలి నరేశ్, మద్దెల రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

వేటగాళ్ల ఉచ్చుకు రైతు బలి

- పొలానికి నీరు పారించేందుకు వెళ్లి మృత్యువాత

ములుగురూరల్, జనవరి 10 : అటవీ జంతువులను వేటాడేందుకు అమర్చిన విద్యుత్ తీగకు తగిలి ఓ రైతు మృత్యువాత పడ్డాడు. గ్రామస్తుల కథనం ప్రకారం.. ములుగు మండలం పెగడపల్లి గ్రామానికి చెందిన రైతు మీనుగు సాంబయ్య(42) భార్య మణెమ్మతో కలిసి పొలానికి నీరు పారించేందుకు మంగళవారం రాత్రి వెళ్లాడు. ట్రాన్స్‌ఫార్మర్ ఆన్ చేసేందుకు వెళ్లగా వన్యప్రాణుల కోసం అమర్చి ఉన్న విద్యుత్ తీగ తగిలి షాక్‌కు గురయ్యాడు. ఇది చూసిన భార్య గ్రామానికి పరుగెత్తుకొని వచ్చి పెద్దమనుషులకు తెలిపింది. వారు విద్యుత్ అధికారులకు సమాచారం ఇచ్చి కరెంట్‌ను బంద్ చేయించి ట్రాక్టర్‌లో సంఘటనా స్థలానికి చేరుకోగా సాంబయ్య అపస్మారక స్థితిలో కనిపించాడు. వెంటనే ములుగు దవాఖానకు తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యులు వరంగల్ ఎంజీఎం దవాఖానకు రెఫర్ చేశారు. అక్కడ చికిత్స పొందుతూ సాంబయ్య బుధవారం ఉదయం మృతి చెందాడని తెలిపారు.

సంఘటనా స్థలాన్ని పరిశీలించిన సీఐ, ఎస్సై

వన్యప్రాణుల కోసం అమర్చిన విద్యుత్ తీగ తగిలి రైతు మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న ములుగు సీఐ మేకల రంజిత్, ఎస్సై వెంకటేశ్వర్, విద్యుత్ శాఖ ఏఈ సాయికృష్ణ సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. ఈ విషయమై ఎస్సైని వివరణ కోరగా దుబ్బగూడెం గ్రామానికి చెందిన నిందితులు ఈసం ముత్తారావు, ఈసం అశోక్, ఈసం లక్ష్మినర్సు, ఆగబోయిన లక్ష్మయ్య, ఆలూరి ప్రశాంత్ విద్యుత్ తీగ అమర్చినట్లు తమ విచారణలో తేలిందన్నారు. వీరు గ్రామ పెద్దలతో కలిసి లొంగిపోయినట్లు సమాచారం.

బీఆర్ఎస్ నాయకుడికి కేటీఆర్ పరామర్శ